గుండె జబ్బులపై అవగాహన

యైటింక్లయిన్ కాలనీ, సెప్టెంబర్ 30: సింగరేణి ఆర్జీ-2 జీఎం సూర్యనారాయణ ఆదేశాల మేరకు మెడికల్ సూపరింటెండెంట్ డా మహిపాల్ ఆధ్వర్యంలో సెక్టార్-3 డిస్పెన్సరీలో సోమవారం గుండె జబ్బుల నివారణపై కార్మిక కుటుంబాలకు అవగాహన కల్పించారు. హెల్త్ అధికారి డా పద్మ హాజరై పలు సూచనలు చేశారు. వ్యాయామాన్ని దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు. నిద్ర, ఒత్తిడి లేని జీవితం, బరువు తగ్గడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇక్కడ శానిటరీ ఇన్స్పెక్టర్ రామకోటి, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-335257
VEHICLE FOR SALE
★MARUTHI SWIFT vdi bsiv-2018 Model. Vehicle No: TS03EU0583, Contact: INDUSIND Bank. Cell: 87905 45692.
NTK-000
ONE SITTING FOR DISCONTINUED STUDENTS
Direct 10th, Inter:- MPC/M.BIPC/ BIPC/ MEC /CEC/ HEC Degree:- BA/BCOM/ BSC / BBA/ BBM/ BCA /B.ED /B.Tech. PG:- M.A / M.COM/ MSC/ MBA / MCA & M.Tech All the courses are recognized under all private & Govt Universities.
Contact No: 9490577501
PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

డీఎస్సీ ఫలితాలు విడుదల

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్30: ఇటీవల నిర్వహించిన డీఎస్సీ-2024 పరీక్ష ఫలితాలను విద్యాశాఖ సోమవారం విడుదల చేసినట్లు డీఈవో డీ మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 93పోస్టులకు (1:3= 279) ప్రకారం ఉత్తీర్ణత పొంది ఎంపికైన అభ్యర్థుల జాబితాను పొం దుపర్చినట్లు వివరించారు. ఎంపికైన అభ్యర్థులు విద్యార్హతతో పాటు సంబంధిత అధికారులతో జారీ చేసిన బోనాఫైడ్ సర్టిఫికెట్స్, కుల ధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్, ఒరిజినల్ సర్టిఫికెట్స్, గెజిటెడ్ అధికారితో సంతకం రెండు జతల జిరాక్స్ కాపీలతో ఈ నెల 1 నుంచి 5లోగా పెద్దపల్లి ఎంఆర్‌సీ కౌంటర్‌లో సర్టిఫికెట్స్ పరిశీలన చేయించుకోవాలని సూచించారు.

వివాహిత బలవన్మరణం

పాలకుర్తి, సెప్టెంబర్ 30: బసంతనగర్ స్టాఫ్‌కాలనీకి చెందిన చిట్టిమల్ల చైతన్య ఆదివారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఎస్ఐ స్వామి తెలిపిన వివరాలప ప్రకారం.. స్టాఫ్‌కాలనీకి చెందిన చిట్టిమల్ల చైతన్య-శ్రీనివాస్ దంపతులు. చైతన్య కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నది. పలు దవాఖానల్లో చూపించుకున్నా నొప్పి తగ్గకపోవడంతో మనస్తాపం చెందింది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. చైతన్య తల్లి సరోజన, భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు
- సహకార సంఘ గోదాములు ప్రారంభం
- సర్వసభ్య సమావేశాలకు హాజరు

సుల్తానాబాద్‌రూరల్: గోదాము శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు, కొండూరి రవీందర్‌రావు

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 30: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు పేర్కొన్నారు. పెద్దపల్లి మండలం కనగర్తిలో అప్పన్నపేట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గోదామును కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. తర్వాత పీఏసీఎస్ చైర్మన్ చింతపండు సంపత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కోతలు లేకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొంటామన్నారు. ఇక్కడ జిల్లా సహకార అధికారి రామ్మోహన్, మానిటరింగ్ అధికారి శివప్రసాద్, సీఈవో వెంకటేశ్, నిధిన్, ఏవో అలివేణి, నేతలు సందనవేని రాజేందర్ యాదవ్, నూగిళ్ల మల్లయ్య, యేడెల్లి శంకరయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, గోపు శ్రీనివాస్, మల్లారెడ్డి, మందల రాజిరెడ్డి, గండు వెంకటేశం, జడల సురేందర్, ఉన్నారు.

కల్లు గీత కార్మికులకు అండగా ప్రభుత్వం

ఓదెల, సెప్టెంబర్ 30: కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను సోమవారం అందజేసి, మాట్లాడారు. కొలనూర్‌లోని రేణుకా ఎల్లమ్మదేవి ఆలయ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. గౌడ ఇక్కడ గౌడ కుల నాయకులు అంతటి అన్నయ్య, బైరి రవిగౌడ్, పచ్చిమట్ల శ్రీనివాస్, నాగపూరి రవి, రాపర్తి మల్లేశం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి నాయకులు ఆకుల మహేందర్, బోడకుంట చినస్వామి, బోడకుంట శంకర్, తీర్థాల వీరన్న, గుండేటి ఐలయ్య, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ పీఏసీఎస్‌కు ప్రత్యేక గుర్తింపు

సుల్తానాబాద్, సెప్టెంబర్ 30: సుల్తానాబాద్ సహకార సంఘానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం సుల్తానాబాద్‌లోని ఎస్‌వీఆర్ ఫంక్షన్‌హాల్ నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. ఇక్కడ సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, మినుపాల ప్రకాశ్‌రావు, అంతటి అన్నయ్యగౌడ్, సాయిరి మహేందర్, చిలుకు సతీశ్, డీసీవో రామ్మోహన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, బ్యాంక్ మేనేజర్ శశిధర్‌రావు, సాగర్‌రెడ్డి, సీఈవో బురుగు సంతోష్ ఉన్నారు.

మియ్యాపూర్‌లో గోదాం ప్రారంభోత్సవం

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 30: చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మియ్యాపూర్‌లో నిర్మించిన గోదామును పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిని పీఏసీఎస్ మోహన్‌రావు సన్మానించారు. సంఘం అభివృద్ధికి కృషి చేసిన చైర్మన్‌ను పాలకవర్గ సభ్యులు సత్కరించారు. అనంతరం సంఘం కార్యాలయంలో మహాజన సభ(జనరల్ బాడీ) నిర్వహించారు. ఇక్కడ తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, విండో వైస్ చైర్మన్ రాజు, సెక్రటరీ రమేశ్, పాలకవర్గ సభ్యులు సత్తయ్య, అంజయ్య, లింగయ్య, వీరయ్య, శ్రీకాంత్, పద్మ, నిర్మల, సంపత్, మాధవరావు, విజయ్ కుమార్, నారాయణ, తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్‌లో 6,903 కేసుల పరిష్కారం

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 30: ఈ నెల 28న నిర్వహించిన జాతీయ మెగాలోక్ అదాలత్‌లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 6,903 కేసులు పరిష్కారమైనట్టు సీపీ ఎం శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పోలీస్టేషన్‌లో నమోదైన 66కేసుల్లో రూ.17,01,816 నగదు రిఫండ్ జరిగిందన్నారు. బాధితులకు నగదు ఇప్పించేందుకు కోర్టు ఆర్డర్ సంబంధిత బ్యాంకు నోడల్ అధికారులకు పంపించామన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

పెద్దపల్లి, సెప్టెంబర్30: ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి.. అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్, జే అరుణశ్రీ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, మాట్లాడారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ దవాఖాన సందర్శన

మంథని, సెప్టెంబర్ 30: మంథని సామాజిక వైద్యశాలను మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి సోమవారం సందర్శించారు. దవాఖానలోని వార్డులో కలియ తిరుగుతూ రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇందిరా మహిళా శక్తి టైలరింగ్, మ్యాచింగ్ సెంటర్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ షాపులను ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా భగవాన్ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో దేవి ఏరియా లెవెల్ ఫెడరేషన్ సభ్యులు మమత, సుకన్య ఏర్పాటు చేసిన టైలరింగ్, మ్యాచింగ్ సెంటర్, కం ప్యూటర్ ఎంబ్రాయిడరీ షాపును ప్రారంభించారు. ఆమె వెంట కౌన్సిలర్లు వీకే రవి, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ శ్రీరాంభట్ల సంతోషిణి, ఆర్‌పీ ఉమారాణి, కవిత, మల్లేశ్వరీ, సరిత, టీఎల్ఎఫ్ ఆర్‌పీ రజిత ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు 'మోడల్' విద్యార్థులు

ధర్మారం, సెప్టెంబర్ 30: మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న టీ మనోజ్ఞ. ఆర్ పవిత్ర, 10వ తరగతి విద్యార్థిని ఆర్ సిరి ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో గత నెల 28న నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు. ఈ నెల 6 నుంచి 9 వరకు మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున ఈ ముగ్గురు విద్యార్థులు పాల్గొననున్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, ఉపాధ్యాయులు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కొమ్రెజు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య, సంజీవరావు అభినందించారు.

బీఎఫ్ఎస్ఐ కోర్సు ప్రవేశపెట్టడంపై హర్షం

మంథని, సెప్టెంబర్ 30: మల్లేపల్లి శివారులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీస్ అండ్ ఇన్సూరెన్స్) కోర్సును నూతనంగా ప్రవేశ పెట్టడంపై మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాసురేశ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడకలు నిర్వహించారు. ఇక్కడ ఎన్ఎస్ఎస్‌యూఐ డివిజన్ అధ్యక్షుడు కెక్కర్ల సందీప్‌గౌడ్, మండలాధ్యక్షుడు జంజర్ల శైలందర్, మున్సిపల్ కౌన్సిలర్స్ గుండా విజయలక్ష్మి, లక్ష్మి, నాయకులు, తదితరులు ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

సుల్తానాబాద్, సెప్టెంబర్30: ప్రతిఒక్కరూ ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు సివిల్ జడ్జి గణేశ్ సూచించారు. సోమవారం సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. అనంతరం కోర్టు పరిసర ప్రాంతంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది చెత్తను తొలగించారు. బార్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు పడాల శ్రీరాములు, జోగుల రమేశ్, సత్యనారాయణ, సరోత్తంరెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

ఓదెల, సెప్టెంబర్ 30: జీలకుంట గ్రామంలో సర్వే నంబర్ 563/2లో గల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని.. వారి బారినుంచి కాపాడాలని కోరుతూ సోమవారం గ్రామస్తులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మాజీ ఎంపీటీసీ రౌతు జలపతి ఆధ్వర్యంలో గ్రామస్తులు కేంద్ర మంత్రిని కలిశారు. ఇక్కడ నాయకులు చర్లపల్లి రాజు, బంగారి లింగయ్య, దార సతీశ్, చేరాలు, సారయ్య, తిరుపతి, విజయేందర్ ఉన్నారు.

బల్దియాలో 'వేస్ట్ టూ ఆర్ట్' ప్రదర్శన

కోల్‌సిటీ, సెప్టెంబర్ 30: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో 'వేస్ట్ టూ ఆర్ట్' నిర్వహించారు. పనికి రాని వస్తువులను వృథాగా పారవేయకుండా.. సృజనాత్మకతతో ఆలోచించి కొందరు కళాత్మకంగా రూపొందించగా, సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రదర్శన నిర్వహించారు. మహిళలు తయారు చేసిన కళాత్మక వస్తువులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నగర పాలక సంస్థ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, హెల్త్ అసిస్టెంట్ సునీల్‌రాథోడ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పదోన్నతితో మరింత బాధ్యత: సీపీ

ఉద్యోగ విరమణ సన్మానంలో రామగుండం సీపీ, అధికారులు

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 30: పోలీస్ శాఖలో పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో ఎస్ఐగా పదోన్నతి పొందిన ఆరుగురు అధికారులను సోమవారం కమిషనరేట్‌లో అభినందించి.. వారికి ర్యాంక్ పదోన్నతి చిహ్నాని అలకరించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచివిధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐలకు సన్మానం

సుల్తానాబాద్ ఎస్ఐ కే పోచయ్య, సీఏఆర్ రామగుండం ఎఆర్ఎస్ఐ కే శ్రీనివాస్ పదవీరమణ పొందగా, సోమవారం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ వారిని సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు డీసీపీ అడ్మిన్ సీ రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్, ఏవో అశోక్‌కుమార్, రిజర్వ్ సీఐ దామోదర్, వామనమూర్తి, సంపత్, శ్రీనివాస్, మల్లేశం, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్‌కుమార్, కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధికారి పోచలింగం, స్వామి ఉన్నారు.

'సహకార' సేవలు మరింత విస్తరించాలి

మంథని, సెప్టెంబర్ 30: సహకార సంఘం ద్వారా అందించే సేవలను మరింత విస్తరించాలని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో సంఘం ద్వారా వాటర్‌ప్లాంట్ ఏర్పాటు, నాగారం శివారులో రైస్‌మిల్లు నిర్మాణం, సంఘ పై అంతస్తులో భవన నిర్మాణానికి సభ ఏకగ్రీవంగా తీర్మానించిదన్నారు. అనంతరం సింగిల్‌విండో మాజీ చైర్మన్, కేడీసీసీబీ మాజీ ఉపాధ్యక్షుడు మాదాడి సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అదే విధంగా ప్రముఖ న్యాయవాది మాదాడి ప్రభాకర్‌రెడ్డిని పాలకవర్గ సభ్యులు సన్మానించారు. సమావేశంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, సీఈవో అశోక్‌కుమార్, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, గడ్డం పోచం, సిరిమూర్తి ఓదెలు, లెక్కల కిషన్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి మొండయ్య, ఉడుత మాధవి పర్వతాలుయాదవ్, దేవళ్ల విజయ్‌కుమార్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, నాయకులు మూల పురుషోత్తంరెడ్డి, బెజ్జంకి డిగంబర్, బూడిద గణేశ్, తిరుపతి, మెట్టు నోమారెడ్డి, ఊదరి లచ్చయ్య, మెండె రాజయ్య, నాగుల రాజయ్య పాల్గొన్నారు.

నేడు శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం

గోదావరిఖని, సెప్టెంబర్ 30: ఆర్జీ-1 సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం సేవాభవన్‌లో స్వయం ఉపాధి శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు ఆర్జీ-1 అధికార ప్రతినిధి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణలో టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గంవర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న వారు ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలని నేడు కలెక్టర్‌కు వినతి

గోదావరిఖని, సెప్టెంబర్30: కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రూ.2లక్షల రుణమాఫీతోపాటు రైతుభరోసాను రైతు ఖాతాలో జమ చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయనున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఎలాంటి సాంకేతిక లోపాలు ఉన్న వెంటనే సవరించి రూ.2లక్షల రూణాలు మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, పుట్ట మధుకర్ హాజరవుతారని తెలిపారు. రుణమాఫీ కాని రైతులందరూ కలెక్టర్ కార్యాలయానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

పెద్దపల్లి, సెప్టెంబర్30: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణాధక్ష్యుడు ఉప్పు రాజ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఉదయం 10గంటల లోగా పెద్దపల్లి కలెక్టరేట్‌కు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ముత్తారం, సెప్టెంబర్ 29: ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌తో కలిసి మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు, కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు.

జూలపల్లి, సెప్టెంబర్ 30: రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తామని, ఇందుకోసం రైతులు తరలిరావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీరసింగ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 30: రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తామని, ఈ కార్యక్రమానికి రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు కోరారు.

అడ్రియాల లాంగ్ వాల్‌ను సందర్శించిన కోల్ కంట్రోలర్ అధికారి

రామగిరి సెప్టెంబర్ 30: సింగరేణి సంస్థ కార్పొరేట్ కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్ విభాగ అధికారి డివి సుబ్రహ్మణ్యం సోమవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. ఆయన అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు తోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి గని 3వ సీమ్‌కు సంబంధించిన వివిధ పనుల అనుమతులు, ఇతర అంశాలపై చర్చించి పలు సలహాలు, సూచనలు అందజేసినట్లు తెలిపారు.

జపాన్ పర్యటనలో డిప్యూటీ సీఎంతో సీఎండీ

గోదావరిఖని, సెప్టెంబర్ 30: తెలంగాణ డిప్యూటీ సీఎం, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో వారం రోజుల అమెరికా పర్యటన అనంతరం సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ సోమవారం జపాన్‌కు వెళ్లారు. పర్యావరణహిత పరిశ్రమలు, అత్యాధునిక మైనింగ్ సింబంధిత టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంటుల ఏర్పాటు, తెలంగాణలో పునరుత్పాదక విద్యుత్ పరిశ్రమలకు తోడ్పాటు, వివిధ పరిశ్రమల భాగస్వామ్యంపై ఆ దేశ ప్రముఖ కంపెనీల పారిశ్రామిక వేత్తలతో చర్చించనున్నారు.

అట్టహాసంగా బ్యాడ్మింటన్ పోటీలు

రామగిరి, సెప్టెంబర్ 30: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియా డిపార్ట్‌మెంట్‌స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక రాణీరుద్రమదేవి స్టేడియంలో సోమవారం జరిగిన ఈ పోటీల్లో ఓసీపీ-1 జట్టు విజేతగా నిలిచింది. ముందుగా జరిగిన మ్యాచ్‌లో ఓసీపీ-1, అడ్రియాల జట్టు తలపడగా ఓసీపీ-1 విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో ఓసీపీ-2, అడ్రియాల జట్లు తలపడగా ఓసీపీ-2 జట్టు గెలిచింది. తుది మ్యాచ్‌లో ఓసీపీ-1, 2 జట్లు తలపడగా ఓసీపీ-1 జట్టు విజేతగా నిలిచింది. పోటీలకు న్యాయ నిర్ణేతగా ముకేశ్‌కుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో కెప్టెన్ లక్ష్మణ్, సమన్వయకర్త నరసింహారెడ్డి, క్రీడాకారులు ఉన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

గోదావరిఖని, సెప్టెంబర్ 30: సింగరేణి కార్మికుల ఎన్‌మైనస్, పీహెచ్‌డీల కోతను నిరసిస్తూ సోమవారం గోదావరిఖని సింగరేణి ఏరియా దవాఖాన వద్ద హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఆదేశాలతో ఎస్ఎంఈడబ్ల్యూయూ అధ్యక్షుడు జక్కుల నారాయణ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అనేక హామీలతో ఓట్లు వేయించుకున్న ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ నాయకులు కార్మికుల ప్లేడేలు, పీహెచ్‌డీల గురించి మాట్లాడడం లేదన్నారు. ఇక్కడ హెచ్ఎంఎస్ ఆర్జీ-1 ఏరియా దవాఖాన నాయకులు సంపత్‌గౌడ్, జీడీకే 2, 11ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ రామచందర్, కుమారస్వామి, నాయకులు రాజేశ్, రాజు, గట్టుస్వామి, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధూకర్

ముత్తారం, సెప్టెంబర్ 30: కాసర్లగడ్డలో ఇటీవల పరుపాటి వీరారెడ్డి, రవీందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి తల్లి రాజక్క మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. అలాగే మండల కేంద్రంలో అనారోగ్యంలో బాధపడుతున్న రేపాల చేరాలును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, మాజీ వైస్ఎంపీపీ సుధాడి రవీందర్‌రావు, మాజీ సర్పంచ్ నూనె కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, నాయకులు మహేందర్, రమేశ్, వినోద్ ఉన్నారు.

మంత్రిని పరామర్శించిన ఎమ్మెల్యే

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దంపతులు

గోదావరిఖని, సెప్టెంబర్ 30: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి మృతి చెందగా, రామగుండం ఎమ